
ఏ.వి.ఎమ్
స్టూడియోస్
సమర్పించు
MB
MURUGAN BROS.
మురుగన్ బ్రదర్సువారి
ప్రజాశక్తి
కథ, డైరక్షన్-A.C.త్రిలోకచందర్.M.A.

పేరు........ K. Venkateshwar Rao

విలాసం........ Attended at

.... Sri. Raja Rajeshwar Theater

ఫోన్ నెం........ Warangal

కార్ నెం........ D/3-1-1962

సైకిలు నెం........

తారీఖు........

columbia

ఈ చిత్రములోని పాటలను కొలంబియా

రికార్డులలో వినండి.

1962　　　　　　　　　　1963

పండుగలు

అక్టోబరు					
ఆది	....	7	14	21	28
సోమ	1	8	15	22	29
మం	2	9	16	23	30
బుధ	3	10	17	24	31
గురు	4	11	18	25	....
శుక్ర	5	12	19	26	....
శని	6	13	20	27	....

నవంబరు					
ఆది	....	4	11	18	25
సోమ	....	5	12	19	26
మం	....	6	13	20	27
బుధ	....	7	14	21	28
గురు	1	8	15	22	29
శుక్ర	2	9	16	23	30
శని	3	10	17	24	....

డిసెంబరు					
ఆది	30	2	9	16	23
సోమ	31	3	10	17	24
మం	....	4	11	18	25
బుధ	....	5	12	19	26
గురు	....	6	13	20	27
శుక్ర	....	7	14	21	28
శని	1	8	15	22	29

1962

అక్టో : 2, గాంధీజీ జన్మదినం
8, విజయదశమి
27, నరక చతుర్దశి
28, దీపావళి

నవం : 1, నాగుల చవితి

డిసెం : 25, క్రిస్టమస్

1963

జనవరి: 14, సంక్రాంతి

ఫిబ్ర : 24, శివరాత్రి

మార్చి: 26, ఉగాది

జనవరి					
ఆది	....	6	13	20	27
సోమ	....	7	14	21	28
మం	1	8	15	22	29
బుధ	2	9	16	23	30
గురు	3	10	17	24	31
శుక్ర	4	11	18	25	....
శని	5	12	19	26	....

ఫిబ్రవరి					
ఆది	....	3	10	17	24
సోమ	....	4	11	18	25
మం	....	5	12	19	26
బుధ	....	6	13	20	27
గురు	....	7	14	21	28
శుక్ర	1	8	15	22	....
శని	2	9	16	23	....

మార్చి					
ఆది	31	3	10	17	24
సోమ	....	4	11	18	25
మం	....	5	12	19	26
బుధ	..	6	13	20	27
గురు	....	7	14	21	28
శుక్ర	1	8	15	22	29
శని	2	9	16	23	30

ఏవి. ఎమ్. స్టూడియోస్ సమర్పించు

మురుగన్ బ్రదర్స్‌వారి

ప్రజాశక్తి

మాటలు పాటలు	....	అనిసెట్టి
సంగీతం	....	విశ్వనాథన్, రామమూర్తి
సహాయకుడు	....	జి. కె. వెంకటేశ్
ఛాయాగ్రహణం	....	టి. ముత్తుస్వామి
శబ్దగ్రహణం	....	జె. జె. మాణిక్యం
కళ	....	హెచ్. శాంతారాం
కూర్పు	....	ఆర్. జి. గోప్
నిర్మాతలు	....	ఎం. మురుగన్
		ఎం. శరవణన్
నిర్మాణ నిర్వహణ	....	ఎం. కుమరన్
డైలాగ్ డైరెక్షన్	....	జి. వి. నాగేశ్వరరావు

కథ, డైరెక్షన్ : ఏ.సి. త్రిలోకచందర్, ఎం.ఏ.

స్టూడియో .... ఏవి. ఎమ్.

నాట్యాచార్యులు ....కె.ఎన్. దండాయుధపాణి పిళ్ళై
చిన్ని-సంపత్

స్టంటు ....స్వామినాధన్

ప్రోసెసింగ్ ....శార్దూల్ సింగ్ సేథి

మేకప్ ....కె. ఎన్. కిని, హరిబాబు,
రంగసామి

సెట్టింగులు ....ఎస్. ఆరుముగ ఆసారి,
వి. నాగన్ ఆసారి

దుస్తులు ....కె. ఎ. రహిమాన్

స్టిల్సు ....ఇ. వి. కె. నాయర్

ప్రొడక్షన్ మేనేజర్లు ....టి. గణేశన్, పి. సుబ్రహ్మణ్యన్

— సహాయకులు —

దర్శకత్వం	....ఎస్. పి. ముత్తురామన్ నాంజిల్ ఎస్. రాజేంద్రన్
శబ్దగ్రహణం	....శివరాజ్, సుందరం, రాజేశ్వరరావు
ఛాయాగ్రహణం	....రాజగోపాల్, ముత్తు, మోహన్‌దాస్, వెంకటవరదన్
కళ	....మోహన్‌రాజ్, పి. ఎల్. శణ్ముగం
కూర్పు	....ముత్తురామన్, సుబ్బయ్య, రాజ్‌తిలక్
ప్రోసెసింగ	....టి. రామసామి, కణ్ణప్పన్, మనోహర్ సింగ్ రేవత్
మేకప్	....టి. ఎం. రామచంద్రన్, టి. ఎన్. రామచంద్రన్, సి. హెచ్. సరస్వతి అమ్మాళ్

ఎవరు?		ఎవరు!
ఆనందన్	...	రవీంద్రుడు
అశోకన్	...	విక్రమసింహుడు
రామదాస్	...	నాగవర్మ
ముత్తయ్య	...	మహేంద్రుడు
రామారావ్	...	గురు
తిరుచ్చి గణేశన్	...	రాజేంద్ర భూపతి
S. L. నారాయణ్	...	శుక్రుడు
E. V. సరోజ	...	చిత్ర
కుమారి సరస్వతి	...	మల్లిక
M. V. రాజమ్మ	...	మణిపురి రాణి
లీల	...	రంజని
మనోరమ	...	మంజుల

కొలంబియా రికార్డులు

GE. 35289	అందాల బాలయే	—పి. బి. శ్రీనివాస్
	లోకమునేలే	—పి. బి. శ్రీనివాస్, పి. సుశీల
GE. 35290	పడుచు పిల్లా	—జి. కె. వెంకటేశ్
	ఆశలు తీరు	—ఎల్. ఆర్. ఈశ్వరి
GE. 35319	ఆకసదీపం	—పి. సుశీల
	అతి సొగసైన	,,

1

పాడినవారు: పి. సుశీల

అతిసొగసైన ఆమని యెదలో
విరిసిన అరవిందం
అందరియందు ఆశలు చిందు
అందనిదీ అందం
చల్లని గాలీ సోకిన పూతే
నాట్యము లాడేనా
మిసమిసలాడే కాంతులతోనే
గుసగుసలాడేనా ॥అ॥

మందానిలముల వేణువుతో
మృదు మధుగీతిక పాడేనా
నవ్య వసంతపు శోభలలో
వనమే పండుగ జరిపేనా ॥అ॥

ప్రకృతిలోగల సోయగమే
పడుచు దనమ్మున రూపొందు
పరవశ పరచే యౌవనమే
ఈ ఇలయందు కనువిందు ॥అ॥

2

పాడినవారు: ఎల్. ఆర్. ఈశ్వరి

ఆశలు తీరా
ఆనందం మీరా
అందమీయనా అధికార మీయనా
నాదు కలలలో నిన్ను కోరనా ॥ఆ॥

మల్లెపూల తావి వోలె
మైకమిచ్చు మోహం
సన్నజాజి తీగవోలె
నాట్యమాడు దేహం

ముద్దులా చిలుకవోలె
ముద్దరాలె పలుకూ
మెరుపులా తళుకు వోలె
మందహాస మొలుకూ
కన్నె చెలి వలపే
నిన్ను భ్రమ గొలిపే
నా హృదయం
నీ నిలయం
ఇదియే సుదినం ||ఆ||

అందగత్తె సోయగాలు
అద్దమందె నిలిచే
వేసవేల రూపములే
నిన్ను కోరి పిలిచే
దేశము నేల గలుగు
రాజువైనగానీ

హృదయము నేలగోరు
రాణి నేనెగానా
చెంతకు రారా
శాంతిని కనరా
నా హృదయం
నీ నిలయం
ఇదియే సుదినం ॥ఆ॥

3

పాడినవారు: పి. సుశీల & కోరస్

మల్లిక: నీలాల చీరకట్టి
తొలిసంజ తిలకం పెట్టి
చిరునగవూ నురుగులు చిందే
కడలీ కన్నే నేడు
సయ్యాట లాడేవేళా కడలీ కన్నె

చెలి.1: కన్నె మనసు కరగునుతే
మమతలందు సురుగునుతే
చెలికానిని కూడుటకై కడలీ కన్నె నీవే
సిగ్గువిడిచి వెదకెదవా కడలీ కన్నె

మల్లిక : ఏలా ఈ హాస్యములూ
వెక్కిరించు హాసములూ
నేనేమి ఎరుగననీ కడలీ కన్నె—నీవే
చెలియలకూ తెలుపవటే కడలీ కన్నె

చెలి.2: సంగనాచి మాటలుతే
దొంగవేష మేలనుతే
ఉల్లమందు వలపులనూ కడలీ కన్నె
స్త్రీలూ
వెల్లడించ గలుగుదురా కడలీ కన్నె

మల్లిక : మల్లెపూల తావులలో, చల్లగాలి త్రోవలలో
ఒళ్ళు మరచి పొంగెదవా కడలీ కన్నె
వెల్లువలై పారెదవా కడలీ కన్నె

చెలి. 3 : ప్రేమ లేత గుండెలలో
పెను తుపాను రేపునులే
పలపు వరద పొంగినవేళా
కడలీ కన్నె ఇలలో
ఆపగలుగువారున్నారా కడలీ కన్నె

4

పాడినవారు: పి. సుశీల

ఆకస దీపం
భావికి రూపం
స్వాతంత్ర్య దీపం—మన
ఆశల రూపం

భరతభూమి హృదయమందు వెలిగిన దీపం
బానిసత్వ బంధములనె బాపెడు దీపం
భావిలోకములకు బాట కాంచిన దీపం
దీనజనుల కనులకాంతి నించెడు దీపం

కన్నతల్లి దేశమాత నిండు హృదయమూ
త్యాగ ధనుల, జ్ఞాన నిధుల, దివ్యనిలయమూ
కష్టమందు, సౌఖ్యమందు, న్యాయమార్గమూ
వీడనట్టి వీరప్రజల ఆశల రూపం ॥ఆ॥

రాణి రుద్రమాంబ నుదుటి కుంకుమమౌనో
మూడుకోట్ల ఆంధ్రప్రజల నేత్రములౌనో
వీరస్వర్గమందు మెరయు తారకలౌనో
విశ్వమంత స్వేచ్ఛనించు జ్యోతులయౌనో ॥ఆ॥

5

పాడినవారు: పి. బి. శ్రీనివాస్

అందాల బాలయే వచ్చెనేమో
రాగాల మాలలే తెచ్చెనేమో

నావంక సిగ్గుతో చూచెనేమో
నామనసు పూవులా విచ్చెనేమో ||అం||

ఆ కొంగు దొంగలా—ఆడేనా
ఆ పూలు సైగలే—చేసేనా
మోహన గాజులే—మ్రోగేనా
నాలోన మోజులే—సాగేనా ||అం||

చిన్నారి నవ్వులే చిలుకరించులే
మౌనమే మాటయై పలుకరించులే
నాచెలీ అడుగులే నాట్యమౌనులే
నీడయే సౌఖ్యపూ నిలయమౌనులే ||అం||

మధురమౌ మమతలే కానుకిచ్చునో
వెన్నెలలా వెలుగులా కౌగలించునో
ఈ ఇల దేవతై అవతరించునో
నాచెలీ నేడె నాఆశ తీర్చునో ||అం||

6

పాడినవారు: పి. బి. శ్రీనివాస్ & పి. సుశీల

రవి: లోకమునేలే రాజకుమారి
ఓహో సుందరి ప్రియసుకుమారీ
చెంతకు చేరనా
మనసులు కలిసేనా
మమతలు నిలిచేనా

మల్లిక: యువ హృదయమ్ముల శృతిగొలిపే
అనురాగ మిదిగాదా
చల్లని ఈవేళా
సంశయ మిదియేలా
నా మదినేలే రాజకుమారా
కోరితి నిన్నే కూరిమిమీరా

జగతిని మనలేమా
సౌఖ్యం కనలేమా
సత్యం మన ప్రేమా

రవి : మిన్నున తారలు మెరిసిననూ
పున్నమ చంద్రుని మించేనా
పల్లకిపై పయనించిననూ
పామరుడే ప్రభువయ్యేనా
పెన్నిధులందు పెరిగిన కన్నెకు
ప్రేమలో విలువే తెలిసేనా

మల్లిక : భోగం, భాగ్యం, వైభవమూ
భువినేలే సింహాసనమూ
వింజామరముల వీవనలూ
అంతఃపురపు విలాసములూ
నిర్మల ప్రేమకు సరితూగవులే
ప్రేమయే నిజమౌ పెన్నిధిలే

7

పాడినవారు: జి. కె. వెంకటేష్

అవనిలో ఏదీ నశించదు
అంత మనునదే కనరాదు
రాత్రిగర్భమున ప్రొద్దు జనించును
అదియే ప్రకృతి రీతి
జితించిపోయిన జీవుల గాధే
జీవిత పథమున నీతి

8

పాడినవారు: జి. కె. వెంకటేష్

పడుచుపిల్లా వలచెనయ్యా
పలకవేమయ్యా

కనుసన్నతో పిలిచెనయ్యా
బంగరుమావయ్యా

చుక్కలచీర పట్టురయిక
చూడవొ మావయ్యా—నా
వయసుచూడు, సొగసుచూడు
ఒయారం చూడు

సొక్కుచు, సోలుచు, సొక్కుచు, సోలుచు
తూలు మావయ్యా

చెంగున ఎగిరి, చెంగున ఎగిరి
పోవు మావయ్యా ॥ప॥

హద్దులు మీరి తిరిగేది ఈ
ముద్దులగుమ్మయ్యా—ఇప్పుడు
హద్దులదాటి పోతున్నదయ్యా

సద్దు సేయకయ్యా—నా
సుద్దులు వినవయ్యా—నాకు
బుద్ధులు చెప్పకయ్యా—అహ
హంగు, రంగు, పొంగుచూచి
రంకెలేసి తరుమకయ్యా ॥ప॥

గుఱ్ఱానికి కొమ్ములు వచ్చాయి
కాలం చెడ్డదయ్యా
గొఱ్ఱెల తోకలు మూరెడు పెరిగాయి
రోజులు చెడ్డవయ్యా—కొందరి
చేతలు చెడ్డవయ్యా—కొందరి
రాతలు చెడ్డవయ్యా—అందరి
గీతలు చెడ్డవయ్యా
అందముచూపి డెందముదోచు
అందరిపైన పందెముగెల్చు ॥ప॥

మెట్రిక్ పద్ధతి

కిలోలను అనుసరించండి

1-4-62 నుంచి దేశమంతటా క్రొత్త మెట్రిక్ తూనికలు అమలులోకి వచ్చినవి.

ఒక కిలో = పాత ($\frac{3}{4}$ వీశకు తక్కువ) 28 పలములు.

ఇక మీరు వ్యవహరించవలసిన కొలత విధానం:


1 కిలో (1000 గ్రాములు)

500 గ్రాములు

200 గ్రాములు

MEMO

వడపళని ప్రెస్, మద్రాసు-26


MB
MURUGAN BROS
ఏవి. ఎమ్
స్టూడియోస్
సమర్పించు
మురుగన్
బ్రదర్సు వారి
ప్రజాశక్తి
కథ, డైరెక్షన్. A.C. త్రిలోకచందర్.M.A.